మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ


NAMASTE TELANGANA

గురువారం THURSDAY 15.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 340 ‖ వెల (Price) రూ.6.50 | తదియ

గురువారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-41. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ తెల్లవారుజామున 4-03 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ పగలు 2-07 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 1-49 నుంచి పగలు 3-26 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-03 నుంచి ఉదయం 10-55 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-04 వరకు. అమృతకాలం: లేదు. సరస్వతీ నది పుష్కరాలు ప్రారంభం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



## నేటినుంచి సరస్వతి పుష్కరాలు

అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

› 2



## బీఎస్ఎఫ్ జవాన్‌ను అప్పగించిన పాక్

గత నెల 23న పొరపాటున సరిహద్దు దాటిన పూర్ణం కుమార్ షా

› 7

## ● అటు అమ్మ ఆవేదన



దుక్కి దున్నింది మొదలు పంట పండించే దాకా గొడ్డు కష్టం చేస్తున్న రైతులు.. చివరికి ఆ పంటను అమ్ముకునే క్రమంలో అసువులు బాస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లు ఆరబోసుకొని సర్కారు ఎప్పుడు ధాన్యం కొంటదా? అని నడి ఎండల్లో ఎదురుచూస్తూ వడదెబ్బతో వడ్లపైనే పిట్టల్లా రాలుతున్నారు. కాంగ్రెస్ సర్కారుకు అందాల రాసులపై ఉన్న శ్రద్ధ ధాన్యపు రాసులపై లేదన్నదానికి ఈ చిత్రమే నిదర్శంగా నిలుస్తున్నది. మూడు రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం పోచంపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యపు రాశిపైనే రాలిన రైతు గుగులోత్ కిషన్ మృతదేహం వద్ద రోదిస్తున్న భార్య.

## ● ఇటు అందాల ప్రదర్శన





రామప్ప ఆలయానికి గత సీఎం కేసీఆర్ యునెస్కో గుర్తింపును సాధించి విశ్వఖ్యాతిని తెస్తే అదే రామప్ప ఆలయం సాక్షిగా రేవంత్ సర్కారు తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని అందాల భామల పాదాల వద్ద తాకట్టు పెట్టింది. 'మిస్ వరల్డ్' పోటీల కోసం వచ్చిన విదేశీ యువతులు బుధవారం ములుగు జిల్లాలోని రామప్ప ఆలయాన్ని సందర్శించగా వాళ్లకు తెలంగాణ ఆడబిడ్డలతో కాళ్లు కడిగేందుకు నీళ్లిప్పించి, టవల్‌తో తుడిపించిన తీరు యావత్ తెలంగాణ సమాజానికే తలవంపులు తెచ్చింది.

# అన్నదాతల అగచాట్లు ఆత్మగౌరవం తాకట్టు

### అందాల భామల పాదాల దగ్గర తెలంగాణ స్వాభిమానమా?

### ● రైతుల ఆందోళన



అందాల రాసుల పోటీల్లో లీనమై.. కాంగ్రెస్ సర్కారు వడ్ల రాసులను వరదకు వదిలేసింది. మంగళవారం రాత్రి నుంచి కురిసిన చెడగొట్టు వానతో ఏటూరునాగారం మండలం గోగుపల్లిలో తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న ములుగు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

### ● పేదల ఆక్రందన



ఇప్పటికే హైడ్రాను తెచ్చి పేదల ఇండ్లను కూల్చుతున్న రేవంత్ సర్కారు, ఇప్పుడు అందాల భామల ముందు పరువు పోవద్దని ఫుట్ పాత్‌లపై వ్యాపారం చేసుకునే బీదల పొట్టకొట్టింది. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే యువతులు బుధవారం వరంగల్‌లో పర్యటించగా అధికారులను పురమాయించి రోడ్ల వెంట డబ్బాలను బుల్డోజర్లతో తొలగించి చిరువ్యాపారులను ఆగం చేసింది.

ఎట్లుండె తెలంగాణ ఎట్లయింది? ఈ చిత్రాలను చూస్తుంటే గుండె తరుక్కుపోవడం లేదూ? ఓ దిక్కు వడ్లు అమ్ముకొనేందుకు రైతన్నల అగచాట్లు! మరో దిక్కు 'పరువు' పేరుతో కూలిపోతున్న పేదల ఇండ్లు! ఇంకోవైపు విదేశీ యువతుల పాదాల వద్ద తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవం తాకట్టు! ఇదేనా కాంగ్రెస్ చెప్పిన 'మార్పు'? దీని కోసమేనా? తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నది? పదేండ్ల పాటు దేశవ్యాప్తంగా వెలిగిన తెలంగాణ ప్రగతిని ఇంత దుర్గతికి దిగజార్చేందుకా 'మార్పు'ను కోరుకున్నది?

**రామప్ప ఆలయ సందర్శనకు సుందరీమణులు**

**ఆడబిడ్డలతో వాళ్ల కాళ్లు తుడిపించిన ప్రభుత్వం**

**మహిళ ఆత్మాభిమానం దెబ్బతిన్నదంటూ విమర్శలు**

**'ఇదే సంప్రదాయం' అంటూ కాంగ్రెస్ కవరింగ్**

**సోషల్ మీడియాలో మండిపడుతున్న నెటిజన్లు**

హైదరాబాద్, మే 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆత్మగౌరవానికి అవమానం కలిగించేలా వ్యవహరించింది. ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరీమణుల పాదాల దగ్గర పెట్టింది. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా 20 దేశాలకు చెందిన అందాల భామలు బుధవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్ప దేవాలయ సందర్శనకు వెళ్లారు. తెలంగాణ సంప్రదాయం ప్రకారం కట్టు, బొట్టుతో హాజరయ్యారు. వారు గుడిలోకి వెళ్లే ముందు కాళ్లు కడుక్కునేందుకు నిర్వాహకులు కుర్చీలు, ఇత్తడి తాంబాలాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ ఆడబిడ్డలు వాళ్లకు ఇత్తడి చెంబుల్లో నీళ్లు అందించారు. ఓ సుందరీమణి కాళ్లు కడుక్కున్న తర్వాత.. తుడవాలంటూ › 3వ పేజీలో

## తెలంగాణ సీఎం పేరు మరిచిన రేవంత్!



హైదరాబాద్, మే 14 (నమస్తే తెలంగాణ): ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును సొంతపార్టీ ఎమ్మెల్యేలు, నాయకులే మరిచిపోయేవారు. చాలా సందర్భాల్లో సినీ ప్రముఖుల నుంచి రాజకీయ నేతల వరకు సీఎం పేరును గుర్తుంచుకోలేని దుస్థితి. కానీ తాజాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తానే సీఎం అన్న విషయాన్ని మరచిపోయారు. జలసౌధలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'ముఖ్యమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి' అని ప్రసంగించారు. దీనిపై సోషల్‌మీడియాలో మీమ్స్ వైరల్ అవుతున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రసంగంలో రాష్ట్రంలోని సాగర్, శ్రీరాం సాగర్ తదితర ప్రాజెక్టుల పేర్లను ఉచ్ఛరించారు. అయితే హంద్రీనీవా కూడా తెలంగాణ ప్రాజెక్టేనంటూ రేవంత్‌రెడ్డి వివరించడం ఇంజినీర్లను విస్మయానికి గురిచేసింది. ఏపీ ప్రాజెక్టులేవో, తెలంగాణ ప్రాజెక్టులేవో తెలియదా అంటూ ఇంజినీర్లు చర్చించుకుంటున్నారు.

# సీఎం X మంత్రులు

## క్యాబినెట్‌లో ముదిరిన పంచాయితీ.. పెరుగుతున్న అగాధం

- సీఎం తీరుపై సగానికిపైగా మంత్రిమండలి గుర్రు
- ఒంటరిగా కార్యక్రమాలకు హాజరవుతున్న రేవంత్‌రెడ్డి
- ఆయన నివాసంలో సమీక్షలపైనా అమాత్యుల అసహనం
- ఇంట్లో మీటింగ్‌లకు తాము రాలేమన్న ఇద్దరు మినిస్టర్లు
- దిగివచ్చి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వేదిక మార్పు
- సీఎంకు, నంబర్-2 మధ్య మరింత పెరిగిన విభేదాలు
- ఓ మంత్రి శాఖ ఫైళ్లన్నీ నేరుగా తనకే పంపాలని ఆదేశాలు
- క్యాబినెట్ విభేదాలపై సచివాలయ వర్గాల్లో విస్తృత చర్చ

హైదరాబాద్, మే 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర మంత్రివర్గంలో ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు మరింత ముదిరాయా?. సీఎం రేవంత్ రెడ్డి ఒంటరైపోయారా? ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తే ఇది నిజమేనని సచివాలయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. రేవంత్‌రెడ్డి ఒంటెత్తు పోకడలపై సీనియర్ మంత్రులు మొదటి నుంచీ గుర్రుగా ఉండగా, ఇటీవల మరింత ముదిరినట్టు చెప్పుకుంటున్నారు. సీఎం తీరుపై మంత్రివర్గంలో సగం మంది వరకు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే ఎడమొహం, పెడమొహంగా ఉంటున్నారని చెప్తున్నారు. కొందరిని ఆయన దూరం పెట్టగా.. మరికొందరు ఆయనతో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇందుకు ఇటీవలి ఉదాహరణలే నిదర్శనంగా పేర్కొంటున్నారు. బుధవారం సచివాలయంలో ఆర్టీఐ కమిషనర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. కనీసం తోడుగా ఒక్కరంటే ఒక్క మంత్రి కూడా రాకపోవడం గమనార్హం. ఆ సమయంలో సచివాలయంలో, అందుబాటులో పలువురు మంత్రులు ఉన్నారట. అయినా సీఎం ఒంటరిగానే కార్యక్రమానికి రావడం చర్చనీయాంశంగా › 6వ పేజీలో

## రైతులు రోజూ రోడ్డెక్కాల్సిందేనా?

- అన్నదాతల అగచాట్ల మధ్య అందాల పోటీలా?
- కొట్టుకుపోయిన ధాన్యానికి పరిహారం ఇవ్వాలి
- ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మండిపాటు



వనపర్తి టౌన్, మే 14: ధాన్యం కొనే దిక్కులేక అన్నదాతలు అవస్థలు పడుతున్న వేళ అందాల పోటీలు అవసరమా? అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై చూపకపోవడం సిగ్గుచేటన్నారు. బుధవారం వనపర్తిలోని స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం › 3వ పేజీలో



## 52వ సీజేఐగా జస్టిస్ గవాయ్ ప్రమాణం

- 300కుపైగా చరిత్రాత్మక తీర్పులిచ్చిన న్యాయమూర్తి
- ఆర్నెల్లపాటు పదవిలో.. నవంబర్ 23న పదవీ విరమణ

న్యూఢిల్లీ, మే 14: భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి న్యాయవ్యవస్థను తీర్చిదిద్దడంలో జస్టిస్ గవాయ్ కీలకపాత్ర పోషించారు. రాజ్యాంగ అంశాలు, స్వేచ్ఛ, ముఖ్యంగా ప్రభుత్వ 'బుల్డోజర్ న్యాయం'కు వ్యతిరేకంగా ఆయన చారిత్రాత్మక తీర్పులను వెలువరించారు. జస్టిస్ గవాయ్ న్యాయమూర్తిగా దాదాపు 300 తీర్పులను వెలువరించారు. కేజీ బాలకృష్ణన్ తరువాత దేశ అత్యున్నత న్యాయమూర్తి పదవిని అధిష్ఠించిన రెండో దళితుడు, మొదటి బౌద్ధ మతస్థుడు జస్టిస్ గవాయ్. దాదాపు ఆరు నెలలపాటు సీజేఐగా › 8వ పేజీలో

## ఫార్మాసిటీ భూముల్లో సాగు చేయొద్దు

వానకాలం పంటలు వేయొద్దని అధికారుల ఉత్తర్వులు › 5

వర్షాలు కురిసినా భూముల జోలికి వెళ్లొద్దని హెచ్చరిక




# గోపి చెరువు రెగ్యులరైజ్!

### ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ను నివాస ప్రాంతంగా మారుస్తున్న సర్కార్




**శేరిలింగంపల్లి గ్రామ సర్వే నంబర్ 84/పీలో 8.15 ఎకరాలపై జీవో ఇచ్చేందుకు రంగంసిద్ధం**

**చెరువు భూములను ముట్టుకునే అధికారం ప్రభుత్వానికైనా లేదని తాజాగా హైకోర్టు తీర్పు**

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 14 (నమస్తే తెలంగాణ) 'చెరువులను చెరబడితే చెరసాలకే... జలవనరుల పరిరక్షణకే కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తున్నది. ఆక్రమణదారుల్లో ఎంత గొప్ప మహామహులున్నా విడిచిపెట్టను. చెరువుల ఆక్రమణల విషయంలో ఐరన్ హ్యాండ్‌తో అణిచివేస్తాం' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు నీటిమూటలే అవుతున్నాయి. హైదరాబాద్ నగరంలో ఉన్న ఎన్నో చెరువులను నివాస ప్రాంతాలుగా మార్చివేస్తున్నది కాంగ్రెస్ సర్కార్. చెరువుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నదనడానికి హెచ్‌ఎండీఏ పరిధిలోని చెరువుల భూములను రెసిడెన్షియల్ జోన్లుగా మారుస్తామంటూ నోటిఫికేషన్లు జారీ చేయడమే నిదర్శనం. ఒకవైపు, చెరువుల పరిరక్షణ పేరిట హైడ్రా బుల్డోజర్లను పేదల ఇండ్లపైకి తీసుకెళ్లిన ప్రభుత్వం మరోవైపు, బఫర్‌జోన్‌లో ఉన్న › 12వ పేజీలో

## కొలువుల దందాలో కోటికి స్కెచ్!

- సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ ఉద్యోగాల పేరిట దళారుల దందా
- ఒక్కొక్కరి వద్ద 3 లక్షలు వసూలు?.. నిర్వాసితులనూ వదలని వైనం
- మంత్రులు, ఉన్నతాధికారుల నుంచీ పైరవీల ఒత్తిడి! › 12

## ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం

### కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**గోదాముల నుంచి బియ్యం లిఫ్ట్ చేయాలని ఆదేశం**

**జూన్‌లో పంపిణీ చేసేందుకు అధికారుల కసరత్తు**

హైదరాబాద్, మే 14 (నమస్తే తెలంగాణ): రేషన్ బియ్యం పంపిణీపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఆయా రాష్ట్రాలకు కేటాయించిన నిల్వలను వెంటనే లిఫ్ట్ చేయాలని, ఈ నెలాఖరు నాటికి లబ్ధిదారులకు పంపిణీ పూర్తిచేయాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీశాఖ అన్ని రాష్ట్రాలకు ఉత్తర్వులు జారీచేసింది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా మూడు నెలల బియ్యం పంపిణీ చేయాలనే కేంద్ర ప్రభుత్వం హఠాత్ నిర్ణయంపై సర్వత్రా చర్చ › 12వ పేజీలో

## మిల్లర్లకు 'రెట్టింపు' లబ్ధి!

సీఎమ్మార్‌పై ఒత్తిడికి తలొగ్గిన సివిల్ సప్లయ్

సామర్థ్యానికి మించి ధాన్యమిచ్చేందుకు నిర్ణయం › 6

## ● చనిపోయి ఏడాదైనా బెనిఫిట్స్ ఇవ్వరా?



తన భర్త మరణానంతరం వర్తించే బెనిఫిట్స్ అందించాలని కోరుతూ ఆయన భార్యతోపాటు కుటుంబ సభ్యులు బుధవారం నిజామాబాద్ కలెక్టరేట్‌లోని ఏడీఏ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ధర్పల్లి ఏవోగా పనిచేసిన ప్రవీణ్ ఏడాది క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. ఇప్పటివరకు మరణానంతర బెనిఫిట్స్ అందకపోవడంతో ప్రవీణ్ కుటుంబ సభ్యులు కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. ప్రవీణ్ ఫొటోలను పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. - కంఠేశ్వర్ (నిజామాబాద్)